జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 17 | జూన్ | 2026 ◆ పేజీలు : 5



## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను అభినంధించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** చిన్నారులపై లైంగిక వేధింపులు పోక్సో కేసుల్లో, గంజాయి వంటి తీవ్రమైన ఎన్ డి పి ఎస్ కేసుల్లో బలమైన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడం, ప్రాసిక్యూషన్, పోలీసుల సమన్వయంతో నేరం రుజువు చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ... నేరస్థులకు జీవిత ఖైదు, 20 ఏళ్ల జైలు శిక్ష మొదలు అనేక కఠిన కారాగారా శిక్షలు పడేలా కృషి చేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ ఏడాదిలో ఇప్పటికే ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్,రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు అయిన ఐదు పోక్సో కేసుల్లో ఖమ్మం అర్బన్ కేసులో

మిగతా 2 లో...




# అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, ఖమ్మం డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్ లతో కలిసి అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ రెవెన్యూ, అటవీ భూమి సరిహద్దులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు, శాఖలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో సీఏ ల్యాండ్స్ ముటేషన్స్, ఫారెస్ట్,రెవెన్యూ సరిహద్దుల వివాదాలు,ఆర్వోఎఫార్ పట్టాల భూముల సమస్యల గురించి క్షేత్రాధికారులను అడిగి తెలుసుకున్నారు .జాయింట్ సర్వే చేపట్టే ముందు అటవీ, రెవెన్యూ అధికారులు కూర్చొని గైడ్ లైన్స్ ఫ్రేమ్ చేసుకొని సర్వే చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆర్వోఎఫార్ పట్టాల భూములకు బోర్ల మంజూరుకు చర్యలు

మిగతా 2 లో...

# అత్యున్నత ప్రమాణాలతో కూడిన పోలింగ్ పై దృష్టి సాధించాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** మారుతున్న పరిస్థితులు, కొత్త సవాళ్లకు అనుగుణంగా అత్యున్నత ప్రమాణాలతో కూడిన పోలీసింగ్ పై దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఖమ్మం రూరల్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఫీల్డ్ విజిట్ చేయాలని, నేరాల నియంత్రణలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలన్నారు. విధి నిర్వహణలో జవాబుదారీతనం పెంపొందించాలన్నారు. నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, వంటి ప్రతికూల ధోరణులకు అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేశారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను అడ్డుకునేందుకు, సైబర్ నేరాలను అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పంటల సాగు కోసం విత్తనాలు కొనుగోలు చేస్తున్నారని,ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసే రైతులు నకిలీ విత్తనాల బారిన పడి నష్టపోకుండా వ్యవసాయ,రెవెన్యూ,పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా నకిలీ విత్తనాలను కట్టడి చేయాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, జిల్లా సరిహద్దుల నుండి ఇసుక అక్రమ రవాణాను

మిగతా 2 లో...

## ఖమ్మంలో ఆశ నోడల్ ఆఫీసర్ల సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రామారావు




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** మంగళవారం ఆశా నోడల్ సమావేశంలో పాల్గొని నోడల్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా డా. రామారావు మాట్లాడుతూ,మంగళవారం నుండి ప్రారంభమైన స్టాప్ డయేరియా క్యాంపెయిన్ – 2026 కార్యక్రమంలో ఆశా కార్యకర్తలందరూ చురుకుగా పాల్గొని గ్రామాలు, వార్డుల్లో ప్రజలకు పారిశుద్ధ్యం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఓ ఆర్ ఎస్ ద్రావణం వినియోగం, జింక్ మాత్రల

మిగతా 2 లో...

# బాధిత మహిళలకు అండగా 'భరోసా' కేంద్రాలు

## అడిషనల్ డీసీపీ రామానుజం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** చిన్నారులపై హింసను అరికట్టడానికి, బాధిత మహిళలకు సమగ్ర సేవలను అందించడానికి 'భరోసా' కేంద్రాలు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తూ... అండగా నిలుస్తున్నాయని అడిషనల్ డీసీపీ రామానుజం అన్నారు. హింస, లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, చిన్నారులకు భరోసా కేంద్రాల ద్వారా అందించే సహాయాన్ని, పునరావాస సేవలను బలోపేతం చేయడం కోసం వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయం కాన్ఫిరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులకు పలు మార్గదర్శకాలు అడిషనల్ డీసీపీ సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సమాజంలో దగా పడ్డ మహిళలకు అండగా నిలవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాల ద్వారా పోలీస్, వైద్య, న్యాయ, మానసిక కౌన్సెలింగ్ సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడంతో వేధింపులకు గురైన బాధితులకు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సంస్థ యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. లైంగిక వేధింపులు, గృహ హింస గురైన మహిళలు, పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ, వైద్య, కౌన్సెలింగ్, పునరావాస సేవలను అందించడంలో భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. బాధితులకు చేయూతనిచ్చే ఈ సేవల సమర్థవంతమైన

మిగతా 2 లో...

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను అభినంధించిన పోలీస్ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి...)

నిందుతుడికి జీవిత ఖైదు,రఘునాథపాలెం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష, ఖమ్మం రూరల్ రెండు వేర్వేరు కేసులో ఏడు,ఐదు సంవత్సరాల జైలు,రఘునాథపాలెం కేసులో మూడు సంవత్సరాల ఆరు నెలల శిక్ష పడ్డాయి.అదేవిదంగా గంజాయి వంటి 10 ఎన్డిపిఎస్ కేసుల్లో ఆరు కేసుల్లో 20 ఏళ్ల కఠిన కారాగారా శిక్ష, మరో రెండు కేసుల్లో 10 ఏళ్ల జైలు, ఒక కేసులో ఏడు ఏళ్ల జైలు, రెండు కేసుల్లో ఏడాది వరకు జైలు శిక్ష పడేలా చేయడంలో కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ అభినందించారు.

## బాధిత మహిళలకు అండగా 'భరోసా' కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహణకు గాను పోలీసు, రెవిన్యూ, వైద్య, న్యా య, మహిళా శిశు సంక్షేమ శాఖల తదితర అధికారులందరూ ఒకే ప్రాంగణంలో ఉండి బాధితులకు అవసరమైన అన్ని సేవలను సమన్వయంతో అందిస్తారన్నారు.పోలీస్ స్టేషన్, కోర్టుల వాతావరణానికి దూరంగా,బాధితులకు ఎలాంటి భయం లేకుండా సురక్షితమైన, గోప్యమైన వాతావరణంలో సాయం అందే లా చూస్తారన్నారు. బాధిత మహిళలు, పిల్లలకు అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలు, చికిత్స అందించడంతో పాటు నిపుణులైన సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి మనోధైర్యాన్ని నింపుతారన్నారని తెలిపారు.ఎఫ్ ఐఆర్ నమోదు నుండి కోర్టు విచారణ పూర్తయ్యే వరకు న్యాయ నిపుణులు ద్వారా బాధితులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించి న్యాయం జరిగేలా చూస్తారన్నారు.బాధితుల కోసం స్వల్పకాలిక ఆశ్రయం, చదువుకునే సౌకర్యం కల్పించడంతో పాటు,స్వయం ఉపాధి శిక్షణ ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా తోడ్పాటును అందిస్తారన్నారు.సమావేశంలో ఐ సి పి ఎస్ అధికారులు, చైల్డ్ లైన్ ప్రతినిధులు,సిడబ్ల్యూసి,జేజేబు సభ్యులు, సభ్యులు, డి ఎల్ ఎస్ ఏ ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఎస్ సి ఆర్ పి ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, కౌన్సిలర్లు, దర్యాప్తు అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఆశ నోడల్ ఆఫీసర్ల సమావేశం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే ఈ నెల 28,29, 30 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బందితో సమన్వయంగా పనిచేసి, 0–5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేసి, లక్షిత పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం డా.రామారావు ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు,రిజిస్టర్లను పరిశీలించి,ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అవసరమైన సూచనలు చేశారు.అదేవిధంగా స్టాప్ డయేరియా క్యాంపెయిన్, పల్స్ పోలియో కార్యక్రమం,జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సంబంధిత సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆదేశించారు.

## అత్యున్నత ప్రమాణాలతో కూడిన పోలింగ్ పై దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పూర్తిస్థాయిలో నిర్మూలించేలా విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్లుగా గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ లు, ఎస్సై లు పాల్గొన్నారు.

## అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

తీసుకోవాలని అన్నారు.2008,2021–22 లలో పంపిణీ చేసిన ఆర్ఓఎఫ్ఆర్ లలో సమస్యలు క్షేత్రస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని, కొత్తగా ఆక్రమణలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్వో సిహెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డిఓ శ్రీనివాస్,ఎఫ్ఆర్ఓలు,తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు



**చింతకాని జూన్ 16 ప్రజాజ్యోతి :** కళ్లకు వెలుగు జీవితానికి వెలుగు ప్రజలందరి ఆరోగ్య దృష్టిని కాపాడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం అందరికీ ఓ వరం లాంటిది. అరుదైన ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించు కొని, మీ కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించు కోండి. ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు కోరారు.బుధవారం ఉదయం అనగా నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు కోరారు.వాసన్ ఐ కేర్ హాస్పిటల్–ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కంటి వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని రకాల కంటి పరీక్షలు అనగా దగ్గర చూపు, దూరపు చూపు, మొదలగు అన్ని రకాల కంటి పరీక్షలు జరిపి అవసరం ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని క్యాంపు నిర్వాహకులు వెల్లడించారు

## వ్యకాస రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...సంఘం జిల్లా కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.మహబూబ్ నగర్ పట్టణంలో ఈ నెల 20,21,22 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని తెల్దారుపల్లి, కాచిరాజు గూడెం,ఎంవీ.పాలెం,పొన్నెకల్,తల్లంపాడు గ్రామాల్లో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలల్లో యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడిన ఎదులాపురం మున్సిపాలిటీలో కూడా ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను కార్మికులకు వివరించారు.రాష్ట్ర మహాసభలకు కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నండ్ర ప్రసాద్,నాయకులు తమ్మినేని వెంకట్రావు,కారుమంచి గురవయ్య,రాజశేఖర్, మడిపల్లి వెంకన్న, పగిడిపల్లి ఉపేందర్,వెంకట్రావు,గుంటి వెంకన్న,పెండ్యాల సుమతి,సరస్వతి,బోళ్ళ ఉష, వెంకటయ్య, రంగయ్య,శ్రీనివాసరావు,పొన్నం భాస్కరరావు,గద్దం చిన్నరామారావు, అద్దంకి యాలాద్రి,శ్రీరాములు,షేక్ యాకయ్య,నవాబ్,చాంద్ పాషా, కోటి శ్రీనివాసరావు, పాపిట్ల సత్యనారాయణ, వర కుమార్,వరగాని మోహన్ రావు,పల్లె శ్రీనివాసరావు,యామిని ఉపేందర్,వట్టికోట నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లింగాల



**చింతకాని జూన్ 16 ప్రజాజ్యోతి:** మండలం నాగులవంచ గ్రామంలో వంకాయలపాటి లచ్చయ్య ఇంటి దగ్గర బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల మరియు బిఎల్ ఎ ల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా ఎక్స్ జడ్పీ ఛైర్మన్ మధిర నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గురించి కార్యకర్తలకు మరియు బూత్ లెవెల్ ఏజెంట్లకు పూర్తి అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమానికి చింతకాని మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది

## అక్రమంగా నిల్వ చేసిన ఇసుక సీజ్ చేసిన రెవిన్యూ అధికారులు



**చింతకాని జూన్ 16 ప్రజాజ్యోతి:** పందిళ్ళపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 25 ట్రిపుల ఇసుక కుప్పల నిల్వలను చింతకాని మండల రెవిన్యూ అధికారులు మంగళవారం ఉదయం సీజ్ చేశారు.ఆర్ఐ ఏక వీర మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తోలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు

## రేపల్లెవాడ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ అంబికా



**చింతకాని జూన్ 16 ప్రజాజ్యోతి :** రేపల్లెవాడ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ మడిపల్లి అంబికా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ అంబికా గారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదివించాలని కోరారు ప్రవేట్ పాఠశాల మాయలో పడి ప్రభుత్వ విద్యను దూరం చేసుకోవద్దని కోరారు అదేవిధంగా ప్రభుత్వాలు కూడా గవర్నమెంట్ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 5 పర్సెంట్ రిజర్వేషన్లు గవర్నమెంట్ పాఠశాల చదివిన విద్యార్థులకు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ బండి వెంకటేశ్వర్లు,పంచాయతీ సెక్రటరీ రామారావు,గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**వైరా జూన్ 16 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన పంపిణీ కార్యక్రమానికి ఆ వార్డు కౌన్సిలర్ బలరామయ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు. ప్రధానోపాధ్యాయులు డి. వెంకటేశ్వర్లు తో కలిసి పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఇష్టంగా చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది కలెక్టర్, డాక్టర్, ఇంజనీర్లుగా సైంటిస్టులుగా ఎదిగారని చెప్పారు. ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పల్లిపాడు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పురస్కరించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు
- మండల వ్యవసాయ అధికారికి సమస్యలపై వినతి



**నేలకొండపల్లి, జూన్ 16 ప్రజా జ్యోతి:** మండలంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎం రాధాకు తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్న పంటను విక్రయించి నెలలు గడుస్తున్న నేటికీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమైన నేటికీ రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ కాకపోవడంతో వందలాది మంది రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రస్తుత వానకాలం వ్యవసాయ సీజన్లో పాసు పుస్తకాలతో సంబంధం లేకుండా రైతులకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలని, నకిలీ విత్తన విక్రయాలను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. గత యాసంగి సీజన్లో రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్సు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని, వ్యవసాయ పంటల సాగు నిమిత్తం యూరియా పంపిణీ నిమిత్తం ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ పద్ధతిని తక్షణమే రద్దుచేసి నేరుగా రైతులకు అందించాలని కోరారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగు చేసే పంట విత్తనాలను రైతులకు ఉచితంగా అందించాలని, సాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా పంట కాలువల మరమ్మతులు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయం నల్ల చట్టాలను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నరసింహారావు, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, ఎరదేశి నర్సింహారావు, భూక్య కృష్ణ, మందడపు మురళీకృష్ణ, ఎలమద్ది లెనిన్, సామల మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య ను వినియోగించుకోండి



**నేలకొండపల్లి, జూన్ 16 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ విద్య ను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని మంగాపురంతండా సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నోట్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను అందుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రవేట్ మోజు లో పడి పిల్లల జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. పై తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుమాదారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, రాజారాంపేట సోసైటీ చైర్మన్ ధీరావత్ బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు'నందిగాం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సన్మాన కార్యక్రమమును జయప్రదం చేయండి

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ నేడు ఉదయం 10.00 గంటలకు వైరా పట్టణంలోని కమ్మ వారి కల్యాణ మండపం నందు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సుడా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సన్మాన కార్యక్రమం కలదు.కావున జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తలు,అభిమానులు అందరు సకాలంలో విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పత్రికాముఖంగా కోరినారు.

బోనకల్ ఎస్సీ బాలికల వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభం

# మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు పలు సీట్లు ఖాళీ

- ఉచిత వసతి, నాణ్యమైన భోజనం, విద్యా సామాగ్రి సదుపాయం
- ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోండి
- ఎస్సీ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారిణి జి. వినోద

**బోనకల్, జూన్ 16 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సీ బాలికల వసతి గృహంలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు బోనకల్ ఎస్సీ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారిణి జి వినోద తెలిపారు. ఎస్సీ తో పాటు ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వసతి, భోజన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులను కోరారు. వసతి గృహంలో చేరిన విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహార భోజనం, నాలుగు జతల దుస్తులు, నోట్ బుక్స్ , పదో తరగతి స్టడీ మెటీరియల్, బ్లాంకెట్, కార్పెట్, స్వెటర్, బ్లాక్ షూ, స్పోర్ట్స్ షూ, స్కూల్ బ్యాగ్, ప్లేట్, గ్లాస్, ట్రంక్ బాక్స్ తదితర సౌకర్యాలు పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా ఏడో తరగతి వరకు చదివే విద్యార్థులకు నెలకు రూ.175, ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు నెలకు రూ.275 చొప్పున సబ్బు, ఆయిల్ ఖర్చుల (సోప్ మనీ) నిమిత్తం ప్రభుత్వం అందజేస్తోందన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ లైబ్రరీ, క్రీడా సామగ్రి, ప్రతి నెల వైద్య పరీక్షలు, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ట్యూటర్ల సేవలు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వసతి గృహంలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సంక్షేమ అధికారిణి వినోద సూచించారు. అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాల కోసం బోనకల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన గల హాస్టల్ లో లేదా సెల్ నెంబర్ 9866343466 లో సంప్రదించాలని ఆమె కోరారు.

# బడిబాటలో బంగారు బాట.. నిదానపురం చిన్నారులకు విద్యా కానుకలు



**మధిర ప్రజా జ్యోతి** విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే సంకల్పంతో ఖమ్మం జిల్లా మధిర మండలం నిదానపురం గ్రామంలో హృదయాన్ని హత్తుకునే కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు చదువుతున్న చిన్నారులకు ఆశా జ్యోతి ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో పాఠశాల బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ వెంపటి రత్నకుమారి చిన్నారుల చేతుల్లో విద్యా సామగ్రిని అందజేస్తూ వారి విద్యాభివృద్ధికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బ్యాగులు, నోట్ బుక్స్ అందుకున్న విద్యార్థుల ముఖాల్లో కనిపించిన ఆనందం అందరినీ ఆకట్టుకుంది.అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలను కూడా విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు శివరామకృష్ణ, కవిత తమ వంతు సహకారంగా విద్యార్థులకు పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు అందించి విద్య పట్ల తమ అంకితభావాన్ని చాటిచెప్పారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా తొలిసారి పాఠశాలలో అడుగుపెట్టిన మొదటి తరగతి చిన్నారులకు గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం నిర్వహించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు అక్షరాలను దిద్దుతూ విద్యా ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆ క్షణాలు తల్లిదండ్రులను, గ్రామస్తులను భావోద్వేగానికి గురిచేశాయి.ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు రంగారావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు."చిన్నారుల చేతుల్లో పుస్తకం పెడితే..వారి భవిష్యత్తుకు వెలుగులు నింపినట్టే" అనే సందేశాన్ని నిదానపురం గ్రామం మరోసారి చాటిచెప్పింది.

# స్కావెంజర్ ( వెట్ ) పోస్టు కోసం దరఖాస్తుల స్వీకరణ

- ఎంఈఓ మురళీ మోహన్రావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** స్థానికకస్తూరిబా బాలికల పాఠశాల నందు ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్ట్( వెట్ )కోసం ఉద్యోగ ప్రకటన. జిల్లా విద్యాశాఖ అధికారి మరియు జిల్లా ప్రాజెక్ట్ అధికారి ఖమ్మం వారి ఆదేశాల ప్రకారం ఎర్రుపాలెం కస్తూరిబా బాలికల పాఠశాల యందు ఒక స్కావెంజర్ ( వెట్ ) ఉద్యోగం ఖాళీగా ఉన్నది. అ ఉద్యోగానికి దరఖాస్తులు కోరడమైనది. ఈ ఉద్యోగంనికి స్త్రీలు మాత్రమే అర్హులు. ఉద్యోగం పూర్తిగా కాంట్రాక్టు ప్రాతిపదికన తీసుకొనబడుతుంది.దీనికి కావాల్సిన విద్య అర్హతలు ఏమనగా, ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి మరియు జనవరి ఒకటి 2026 నాటికి వయసు 18 సంవత్సరాలు నిండి ఉండాలి మరియు 45 సంవత్సరాలు లోపు ఉండాలి. ఎర్రుపాలెం స్థానికులై ఉండాలి మరియు పని అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 7 వ తరగతి తస్తమాన విద్యా అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యంగా తీసుకొనబడుతుంది. అదనపు విద్యార్హతల్ని పరిగణలోకి తీసుకొనబడవు గమనించ గలరు. అర్హత కలిగిన వారు దరఖాస్తులను మండల వనరుల కేంద్రం నందు జూన్ 17తేదీ ఉదయం 10:30 గంటల నుండి జూన్ 18వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు సమర్పించగలరు.తదుపరి వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. ఎంపిక త్రీ మెన్ కమిటీ చే జరపబడుతుంది. ఎర్రుపాలెం మండల విద్యా శాఖ అధికారి బి మురళీమోహన్రావు గారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిసిసి సభ్యులు పైడిపల్లి
- ప్రజా నాయకుడు భట్టి విక్రమార్క
- బోనకల్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి

**బోనకల్,జూన్ 16(ప్రజా జ్యోతి):** బోనకల్ మండల కేంద్రం స్థానిక ఎస్సీ కాలనీ నందు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తోటపల్లి స్వామి ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ... అభివృద్ధి అంటేనే బట్టి అని,ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి మాట్లాడుతూ... అభివృద్ధి ప్రదాత, ప్రజా నాయకుడు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని అన్నారు. నేడు ఆయన పుట్టిన రోజు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతోటి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణ, కాంగ్రెస్ గ్రామ కార్యదర్శి గుగులోతు వేణు గోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు శ్రీను, మహిళ నాయకురాళ్ళు మందా హైమావతి,అంతోటి విజయ కుమారి,అన్నె పాక రాజేశ్వరి, గ్రామ పెద్దలు మహిళలు యువకులు పెద్ద పాల్గొన్నారు.



## గాలి నరసింహారావుకు ఘన నివాళి



**బోనకల్, జూన్ 16(ప్రజా జ్యోతి):** బోనకల్ గ్రామానికి చెందిన గాలి నరసింహారావు మృతికి పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్నేహితులు, బంధువులు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. నరసింహారావు మృతదేహాన్ని మాజీ జెడ్పీటీసీ, బోనకల్ ఉపసర్పంచ్ బానోత్ కొండ , సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గాలి నరసింహారావు మరణం వారి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. ఆయన నిరాడంబర జీవనం, అందరితో స్నేహపూర్వకంగా మెలగడం, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం వల్ల ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.నరసింహారావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరారు. అనంతరం పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మరిదు శేషు, తెళ్లూరి రమేష్, శ్రీనివాస ప్రసాద్ , మంద రమణ, శివ, శ్రీను , గాలి కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఉన్నారు.

## ఖాతాలో డబ్బులు మాయం....!

- న్యాయం చేయండి...కళాకారుడు ఆవేదన

**నేలకొండపల్లి, జూన్ 16(ప్రజా జ్యోతి):** కళాకారుల పింఛన్ తో జీవితం గడుపుతున్న కళాకారుడు బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు మాయమయ్యాయి. సమగ్ర విచారణ చేసి నా డబ్బులు రికవరి చేయాలని వేడుకున్నారు. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన ఏపూరి సత్యనారాయణ అనే కళాకారుడు ఖాతా లో నుంచి రూ.21,500 డ్రా చేశారు. ఇటీవల కళాకారుడు పెండింగ్ పింఛన్ మొత్తం రూ.90 వేలు తన ఖాతాలో జమ చేశారు. కాగా ఆ మొత్తం నుంచి రూ.69,400 లను రెండు పర్యాయాలు డ్రా చేసుకున్నానని తెలిపారు. తరువాత మంగళవారం డబ్బులు అవసరం ఉండి ఏటీయం . వద్ద కు వెళ్లితే ఖాతా జీరో బ్యాలెన్స్ చూపిస్తుందన్నారు. అనుమానం తో స్టేట్మెంట్ ను పరిశీలిస్తే డ్రా చేసిన విషయం తెలుసుకుని అవాక్కయ్యారు. కానీ మిగతా సొమ్ము తన కు తెలియకుండానే రూ.21,500 నగదు ను పలుమార్లు ఏటీయం ద్వారా డ్రా చేశారని పేర్కొన్నారు. గత నెల 15 వ తేదీన 4,500, 18 న 5 .వేలు, 23 న రూ. 10 వేలు, మరో మారు రూ.1 లను ఏటీయం వద్ద డ్రా చేశారు. ఈ డబ్బులు మెత్తం కూడ ఖమ్మం లోని ఓ ఏటీయం వద్ద డ్రా చేసినట్లు స్టేట్మెంట్ లో ఉంది. కానీ ఆ ఏటీయం ఎక్కడ ఉందో కూడ బాధితుడు కు తెలియదు. కేవలం కళాకారుల పెన్షన్ పై ఆధారపడి జీవిస్తున్న తమ ఖాతా నుంచి గుర్తు తెలియని దుండగులు మాయం చేశారని... సమగ్ర విచారణ చేసి రికవరి చేసి తమకు అప్పగించాలని సైబర్ క్రైమ్ పోలీసుల ను ఆశ్రయించారు.



## చిన్నారిని ఆశీర్వదించిన దాసరి

**సత్తుపల్లి జూన్16(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన నీలం హనుమంతరావు కుమారుడు అన్నప్రాసన వేడుక,బేతుపల్లి అంకమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ అన్నప్రాసన కార్యక్రమానికి గంగారం అభివృద్ధి ప్రదాత ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టి నాయన )హాజరై చిన్నారికి అక్షింతలు వేసి, ఆశీర్వదించినారు. చిన్నారిని ఆశీర్వదించిన వారిలో మధుబాబు యూత్ సభ్యులు ఉన్నారు.



# యూరియా కొరత లేకుండా రైతులకు అందించాలి

- సిపిఎం సీనియర్ నాయకులు
- దివ్వెల వీరయ్య మద్దాల ప్రభాకర్ రావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొనుగోలు కోసం తీసుకొచ్చిన బుకింగ్ యాప్ ను వెంటనే రద్దుచేసి రైతులకు కొరత లేకుండా యూరియాను సరఫరా చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ఎరుపాలెం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులకు సరిపడా యూరియా అందించాలని రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్ ఐ రవికుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గత సంవత్సరం రైతులు యూరియా కోసం అనేక బాధలు పడాల్సి వచ్చిందని చేశారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వాలు కొర్రీలు పెట్టి రైతులను పలు ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. అష్ట కష్టాలు పడి కొనుగోలు చేసిన మొక్కజొన్న రైతులకు రెండు నెలలు గడిచినా నేటికి డబ్బులు వేయడం లేదని వెంటనే రైతులు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో నకిలీ విత్తనాలు సరఫరా కాకుండా అరికట్టాలని అట్టి కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా రెండు ఎకరాల వరకే రైతు అకౌంట్లో జమ చేసి చేతులు దులుపుకున్నారని అన్ని ఎకరాలకు రైతులందరికీ రైతు భరోసా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించని పక్షంలో సిపిఎం పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ప్రత్యక్షంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు నల్లమోతు హనుమంతరావు, గామాసు జోగయ్య, లగడపాటి అప్పారావు, పొట్లేటి వెంకటనారాయణరెడ్డి, దూదిగం బసవయ్య, కన్నబోయిన శ్రీను, నక్క పుల్లారావు తదితర రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య షైన్ హై స్కూల్ లక్ష్యం

- షైన్ స్కూల్ కరెస్పాండెంట్ షేక్ అన్వర్ పాషా

**బోనకల్,జూన్ 16(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా షైన్ హై స్కూల్ పని చేస్తుందని పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్వర్ పాషా తెలిపారు. గత కొన్ని రోజులుగా స్కూల్ యాజమాన్యంపై నెలకొన్న పరిస్థితులపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చివరి విద్యా సంవత్సరంలో కొంతమంది ఉపాధ్యాయులు వారి వ్యక్తిగత కారణాలతో బయటకు వెళ్లారని,వారి స్థానం లో ఆ సంవత్సరం చివరలోని ఉపాధ్యాయులను నూతనంగా నియమించడం జరిగిందన్నారు. అలాగే తనతో పాటు పార్ట్నర్ గా ఉన్న యరమాల సంజీవరెడ్డికి తనకి మధ్య ఎలాంటి వివాదాలు లేవని,కేవలం చిన్నపాటి ఆర్థిక పరమైన అంశాల మధ్య కొంత గ్యాప్ వచ్చిందని,అవి కూడా పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. మా షైన్ హై స్కూల్ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు గురికాకుండా,ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా మీ పిల్లలను షైన్ హై స్కూల్ కి పంపించాలన్నారు. వారి ఉజ్వల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం నుంచి 1వ తరగతి నుంచి 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రోబోటిక్స్ కోర్స్ ని తీసుకువస్తున్నామని, అందుకు కావలసిన టీచర్లను కూడా తీసుకోవడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా మండలంలో పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానం సాధిస్తూ వస్తున్నామన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి స్థాయి ఉపాధ్యాయులతో క్లాసులు ప్రారంభించడం జరిగిందనీ,నూతన అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయనీ పాఠశాల కరస్పాండెంట్ అన్వర్ పాషా తెలిపారు.



## సుడా ఛైర్మన్, కలెక్టర్ తో మర్యాద పూర్వక భేటీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ను సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుడా పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్కు అందజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజలకు మరింత మెరుగైన సేవల అందింపు,అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



## స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ సాగర్ కు ఎమ్మెల్యే అభినందన



**సత్తుపల్లి జూన్16(ప్రజా జ్యోతి)** పట్టణంలోని శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్స్, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న సరియం సాగర్ ఏ.ఈ.టి లో 500 మార్కులకు గాను 495 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ ను కైవసం చేసుకున్నాడు. మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ర్యాంక్ సాధించిన విద్యార్థిని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సాగర్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య భవిష్యత్తుకు ఆధారం అవుతుందని, మంచిగా చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు,సమాజానికి గొప్ప పేరు తీసుకురావాలని, ఆయనను కొనియాడారు. ఆమె వెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య, అధ్యాపకులు మధుకర్, అనసూర్య, రాంబాబు, శ్రీహరి తదితరులు ఉన్నారు.

## ఎస్.బి.ఐ.లో సి.పి.పి దరఖాస్తులు అందజేసిన విశ్రాంతి ఉద్యోగులు



**సత్తుపల్లి జూన్16(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ప్రయోజనకరమైన కాంప్రెహెన్సివ్ పెన్షన్ ప్రాజెక్టు దరఖాస్తులను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సత్తుపల్లి బ్రాంచ్ మేనేజర్ సూర్య చంద్ర సాహుకి అందచేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వీసు పెన్షనర్ల కొరకు అనేక ప్రయోజనాలతో కూడిన పథకాన్ని అందుబాటులోకి తెచ్చిందని,వివరాలు తెలుసుకున్న టి.యస్.జి.ఆర్.ఈ.ఏ. నాయకులు తొలి విడతగా నలభై దరఖాస్తులను బ్యాంకు మేనేజర్ కు మంగళవారం అందచేసారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావు,నాయకులు సాంబశివరెడ్డి, బూరుగు దాసు,మధుసూదన రాజు, పూర్ణచంద్రరావులు ఉన్నారు.

# ఎస్ అండ్ ఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- **ఖమ్మం జిల్లా చైర్మన్ గా నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా అర్వపల్లి నగేష్ లు ఎన్నికయ్యారు**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మానవ హక్కుల పరిరక్షణ,సామాజిక న్యాయం,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో ఎస్ అండ్ ఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ సంస్థ ఖమ్మం జిల్లా నూతన బాధ్యుల పదవి స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఖమ్మం జిల్లా చైర్మన్ గా నానబాల రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అర్వపల్లి నగేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా నాయకులు మాట్లాడుతూ,సమాజంలోని బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు గురైన బాధితులకు న్యాయం అందించేందుకు సంస్థ తరపున నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.అలాగే విద్య, వైద్యం, ఉపాధి,మహిళలు,పిల్లలు, వృద్ధులు మరియు దివ్యాంగుల హక్కుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ప్రజల్లో మానవ హక్కులపై అవగాహన పెంపొందించేందుకు జిల్లాలో విస్తృత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. హ్యూమన్ రైట్స్ (మానవ హక్కులు) – విధి విధానాలు హ్యూమన్ రైట్స్ సంస్థల ప్రధాన లక్ష్యం ప్రతి వ్యక్తికి రాజ్యాంగం మరియు చట్టాల ద్వారా కల్పించిన హక్కులను పరిరక్షించడం, ఉల్లంఘనలకు గురైన వారికి న్యాయం అందించడం.ప్రధాన విధులు మానవ హక్కుల పరిరక్షణ వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం వంటి హక్కులను కాపాడడం.హక్కుల ఉల్లంఘనలపై స్పందించడం. ఫిర్యాదుల స్వీకరణ ప్రజల నుండి మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడం.అవసరమైన ఆధారాలు సేకరించడం.విచారణ మరియు పరిశీలన ఫిర్యాదులపై వాస్తవాలను పరిశీలించడం.సంబంధిత అధికారులతో చర్చించి నివేదికలు తయారు చేయడం.అవగాహన కార్యక్రమాలు ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కల్పించడం.సెమినార్లు,సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం.బాధితులకు సహాయం చట్టపరమైన సలహాలు ఇవ్వడం.అవసరమైతే సంబంధిత అధికారులకు సిఫారసులు చేయడం.సభ్యుల విధి విధానాలు రాజ్యాంగం మరియు చట్టాలను గౌరవించాలి.కుల, మత,రాజకీయ భేదాలు లేకుండా సేవ చేయాలి.ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా పరిశీలించాలి.సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలి.రహస్య సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి.హింస, బెదిరింపులు,చట్టవ్యతిరేక చర్యలను ప్రోత్సహించరాదు.సంస్థ నిర్వహణ విధానం జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కమిటీల ఏర్పాటు. క్రమం తప్పకుండా సమావేశాల నిర్వహణ.సభ్యత్వ నమోదు మరియు రికార్డుల నిర్వహణ.వార్షిక కార్యాచరణ ప్రణాళిక అమలు.ప్రజా సమస్యలపై నివేదికలు సిద్ధం చేసి అధికారులకు సమర్పించడం. సభ్యుల ప్రమాణ వాక్యం నేను భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి,కుల,మత,రాజకీయ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేస్తానని, సంస్థ నియమ నిబంధనలను పాటిస్తానని నూతన కమిటీ ప్రమాణం చేసారు.ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు హ్యూమన్ రైట్స్ సభ్యులు పాల్గొని నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం, మానవ హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని నూతన జిల్లా కమిటీ స్పష్టం చేసింది.

## సీపీఎం సీనియర్ నాయకురాలు భూక్య కమలమ్మ మృతి...

- **నివాళులర్పించిన పలు పార్టీల నాయకులు...**



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** సీపీఎం సీనియర్ నాయకురాలు,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం మాతృమూర్తి భూక్య కమలమ్మ (78) మృతి చెందారు. మండలంలోని కస్నా తండా గ్రామానికి చెందిన భూక్య కమలమ్మ అనారోగ్యంతో మంగళవారం కన్నుమూశారు.కమలమ్మ మృతదేహంపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు మంగళవారం కమలమ్మ మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతినేని,నున్నా మాట్లాడుతూ కస్నాతండా గ్రామంలో సీపీఎం పార్టీ అభివృద్ధికి,ప్రజా ఉద్యమాల బలోపేతానికి తన కుటుంబాన్ని అంకితం చేసిన వ్యక్తి కమలమ్మ అన్నారు.తన ఇద్దరు కుమారులను ఉద్యమానికి అందించి ప్రజా పోరాటాలకు అండగా నిలిచిన మహిళ అన్నారు. ఉద్యమ మూర్తిగా ఆమెను వర్ణించారు.ఆమె మరణం పార్టీకి,ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు.కమలమ్మకు భర్త సామ్య నాయక్,కుమారులు భూక్య వీరభద్రం,నాగేశ్వరరావు,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.కమలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములనాయక్,సీపీఎం నాయకులు యర్రా శ్రీనివాసరావు,వై.విక్రమ్,బొంతు రాంబాబు,ఉరడీ సుదర్శన్ రెడ్డి,వడ్లమూడి నాగేశ్వరరావు,నంద్ర ప్రసాద్, ఎస్.కే మీరా సాహెబ్, షేక్ బషీరుద్దీన్,తాళ్లపల్లి కృష్ణ,భూక్య శ్రీను,తోటకూరి రాజశేఖర్,పొన్నం వెంకటరమణ,నందిగామ కృష్ణ,పెరుమళ్ళపల్లి మోహన్ రావు,కే. నర్సయ్య,బాదవాత్ శ్రీను,పొన్నం భాస్కర్ రావు,మురళి, గురవయ్య,కుటుంబ రావు,వర్మ,ఉప సర్పంచ్ అవిరేణి నాగరాజు,దొడ్డ భారతమ్మ,తదితరులు ఉన్నారు.సీపీఎం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బీ.వెంకట్ ఫోన్ ద్వారా వీరభద్రం కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలిపారు.

## చింతకాని మండలం ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక



**చింతకాని జూన్ 16 ప్రజాజ్యోతి :**మండలంలోని రాఘవపురం గ్రామంలో కొండపర్తి గోవిందరావు బృందావన్ గార్డెన్‌లో జిల్లా ఇన్‌చార్జ్ అబ్బూరి ఉమా మహేశ్వరరావు మరియు మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంబటి శరత్ కుమార్ అధ్యక్షతన చింతకాని మండలం ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా వంగూరి రమేష్ (గాంధీనగర్ కాలనీ), ఉపాధ్యక్షుడిగా చిట్టిమోదుల రాంబాబు (కొదుమూరు), ప్రధాన కార్యదర్శిగా కూచిపూడి బుచ్చిబాబు (తిమ్మినేనిపాలెం), సహాయ కార్యదర్శిగా శ్రీమతి తంగిరాల మాధవి (చిన్న మండవ) ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా శ్రీ పోట్ల సీతయ్య (లచ్చగూడెం), శ్రీమతి గోగుల నాగమణి (తిరుమలపురం),బండి రమేష్ (రైల్వే కాలనీ), శ్రీ దొడ్డ వీరబాబు (నర్సింహాపురం) చంద్రకాని నరసింహారావు (బస్వాపురం) ఎన్నికయ్యారుఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దుకు సంబంధించిన వార్తలపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని, ఉప సర్పంచ్‌ల హక్కులు మరియు గౌరవాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ నెల 25న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్‌ల ప్రధాన డిమాండ్లు ఉప సర్పంచ్‌లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం అందించాలి. వార్డు సభ్యులకు నెలకు రూ.3,000 గౌరవ వేతనం ఇవ్వాలి. గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్‌లకు ప్రత్యేకంగా కుర్చీ మరియు టేబుల్ ఏర్పాటు చేయాలి. చెక్ పవర్ రద్దుపై వస్తున్న వార్తలను ఖండిస్తూ ప్రభుత్వం అధికారిక ప్రెస్ నోట్ విడుదల చేయాలి. ప్రభుత్వ పనుల ప్రారంభ శిలాఫలకాలపై ఉప సర్పంచ్ పేరు తప్పనిసరిగా పొందుపరచాలి. ఉప సర్పంచ్‌ల ఆత్మగౌరవం మరియు రాజ్యాంగబద్ధమైన హక్కులను ప్రభుత్వం పరిరక్షించాలి.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి ఎమ్మెల్యే రాగమయి

- **త్వరలో రెవిన్యూ,ఫారెస్ట్ భూ సర్వే**
- **అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**



**సత్తుపల్లి జూన్16(ప్రజా జ్యోతి)** అర్హుల అందరికీ కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అందించే సంక్షేమ పథకాలు వారికి కచ్చితంగా చేరాలని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలకు ఎలా సేవలందిస్తున్నారు, ఏమేమి పెండింగ్ దరఖాస్తులు ఉన్నాయి, ప్రజాదర్బార్ లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినారా, జి పి ఓ లు , సెక్రటరీలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా, హౌసింగ్ ఏఈల పనితీరు ఎలా ఉంది ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు ఏమైనా పెండింగ్ బిల్లులు ఉన్నాయా అని ప్రతి ఒక్కరి తోటి రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేసి,అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రజా దర్బార్ లో ప్రజలు పెట్టుకున్న దరఖాస్తు వివరాలు పూర్తిగా పరిష్కరించాలని, గ్రామాల్లో రేషన్ కార్డు కోసం దరఖాస్తుదారులు ఇంకా ఉంటే ఎటువంటి ఆలస్యం చేయకుండా వెంటనే వారికి రేషన్ కార్డు అందజేయాలని, అతి త్వరలో రెవిన్యూ,ఫారెస్ట్ జాయింట్ సర్వే జరుగుతుందని అధికారులంతా రెడీగా ఉండాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలని, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అర్హుల గల ప్రజలకు చేరే విధంగా అందరు కృషి చేయాలని అన్నారు. ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలని,ప్రజా సమస్యల పెండింగ్లో ఉంచవద్దని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు, జిపిఓ లు,సెక్రటరీలు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తదితరులు ఉన్నారు.

## కందుకూరు హైస్కూల్ లో విద్యార్థులకు యూనిఫామ్ మరియు నోట్ పుస్తకాలు పంపిణి

- **నేడు రానున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి**



**వేంసూరు జూన్ 16 ప్రజాజ్యోతి** ఉదయం 9 గంటలకు కందుకూరు హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు, బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ చేయుటకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద కందుకూరు పాఠశాలకు వచ్చుచున్నారు కావున వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు మెంబర్స్, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ వివిధ సంఘాల అధ్యక్షులు, అభిమానులు అందరు పాల్గొన్నగలరని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి కోరారు